# ప్రెస్ నోట్

తేది: 03.07.2018,

హైదరాబాద్.

**జా**తీయస్థాయిలో ఏర్పడిన **నేషనల్ ఓ.బి.సి. ఫెడరేషన్ – జాతీయ చైర్మన్ జస్టీస్ వంగాల ఈశ్వరయ్య** గారు మరియు జాతీయ ముఖ్యనేతల ఆధ్వర్యంలో రాబోవురోజులలో జాతీయస్థాయిలో చేయవలసిన కార్యక్రమాలు, దేశవ్యాప్తమైన బి.సి.లను సంఘటితపరిచే క్రమములో ఈ నెల **(జూలై) 10వ తేదీన తెలంగాణా** రాష్ట్రంలో ఎగ్జిబిషన్ సొసైటి ఆఫీసు బిల్డింగ్, నాంపల్లి, హైదరాబాద్ నందు ఉదయం 10 గం॥ నుండి మధ్యాహ్నం 1 గం॥ వరకు మరియు **11వ తేదీన ఆంధ్రప్రధేశ్** రాష్ట్రంలో గుంటూరు పట్టణంలోని తాజ్ రెసిడెన్సీ, కలెక్టరేట్ రోడ్ (రమేష్ హాస్పిటల్ ప్రక్కన) ఉదయం 10 గం॥ నుండి మధ్యాహ్నం 1 గం॥ వరకు వివిద బి.సి. సంఘాలు, **బి.సి. కుల సంఘాలు, బి.సి. మేధావులు – ఉద్యోగ – విధ్యార్థి – మహిళ సంఘాలు, మరియు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన బి.సి. వర్గ ఎం.పి.లు, ఎం.ఎల్.ఏ, మంత్రివర్యులతో రౌండ్ టేబుల్ సమావేశం** నిర్వహించబడుతుంది. ఈ సమావేశానికి బి.సి. వర్గ ప్రముఖులందరూ ఆహ్వానితులే. భారతదేశంలోని బి.సి.ల ఉమ్మడి సమస్యలపై ఆయా రాష్ట్రాలలో చేస్తున్న పోరాటాలకు సరైన గుర్తింపు, ఫలితాన్ని పొందడమే లక్ష్యంగా జాతీయస్థాయిలో ఒక వేధిక అవసరాన్ని గుర్తించి దేశ రాజధాని **ఢిల్లీ** కేంద్రంగా ఈ ఓ.బి.సి. ఫెడరేషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఓ.బి.సి. ఫెడరేషన్ దేశంలోని వివిద రాష్ట్రాల బి.సి.ల మధ్య, బి.సి. సంఘాల మధ్య ఐక్యతను మరియు స్నేహభావాన్ని కల్పించడంలో ఒక వారధిలా పని చేస్తుందని ఆక్రమంలో పూర్తి భాధ్యతతో నిష్పక్షపాతంగా వుంటుందని, రెండు తెలుగు రాష్ట్రాలలోని బి.సి.వర్గ నాయకులు అందరూ ఆయా రాష్ట్రాలలో నిర్వహించే **రౌండ్ టేబుల్ సమావేశంలో** పాల్గొని మీ సూచనలు, సలహాలతో పాటు మీ సంఘాల మరియు వ్యక్తిగత వివరాలను జాతీయ ఓ.బి.సి.ఫేడరేషన్ లో నమోదు చేసుకొనే విధంగా జాతీయ కార్యవర్గంలో భాగస్వాములు కావడానికి, దేశ స్థాయిలో బి.సి.లు సంఘటితమౌడానికి తమ వంతుగా ముందుకు రావలసినదిగా పిలుపునిస్తున్నాము.

**డిమాండ్స్:**

1. జాతీయ ఓ.బి.సి. కమిషన్‌కు రాజ్యాంగ హోదా కల్పించుట.
2. 2011 సం॥ సోషియో ఎకనామిక్ కాస్ట్ సెన్సెక్స్ ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వాలు సేకరించిన కుల–జనగణను ప్రచురించుట.
3. అతి వెనుకబడిన (ఎం.బి.సి) కులాలను గుర్తించి రిజర్వేషన్ విధానములో జాతీయ ఓ.బి.సి. లిస్టును వర్గీకరించుట.

4. రాబోవు 2021 సం॥ జనాభ గణన కుల ప్రాతిపథికన సేకరించుట.
5. క్రిమీలేయర్‌ను ఎత్తివేయుట/సరళీకృతం చేయుట.
6. ఓ.బి.సి. మంత్రిత్వ శాఖను కేంద్ర ప్రభుత్వములో ఏర్పరచుట.
7. చట్టసభలలో కుల జనాభ దామాషా ప్రకారం ఎం.ఎల్.ఏ., ఎం.పి. సీట్లను రిజర్వేషన్ ప్రాతిపథికన కల్పించుట.
8. సమగ్ర కుటుంబ సర్వేను ప్రచురించి, మురళీధర్‌రావ్ కమిషన్ ప్రకారం రిజర్వేషన్ శాతం పెంచుట.
9. ఓ.బి.సి. రిజర్వేషన్స్‌ను ప్రయివేటు రంగంలో కల్పించుట.
10. జాతీయ జుడిషియల్ సర్వీసును అమలుచేయుట.
11. హైకోర్టు, సుప్రీమ్ కోర్టు జడ్జీల నియామకములో ఓ.బి.సి. రిజర్వేషన్స్‌ను 27% అమలుపరచుట.
12. బి.సి. విద్యార్థుల ఉన్నత చదువులకోసం అయ్యే పూర్తి ఖర్చులను ఆ ప్రభుత్వాలే భరించుట.
13. జనరల్ కులాలలో ఉన్న అతి పేదవారికి వారి వృత్తి మరియు ఆధాయము ఆధారముగా బి.సి. రిజర్వేషన్‌లతో సంబంధం లేకుండా వారికి కూడా రిజర్వేషన్స్ కల్పించుట.
14. ఓ.బి.సి. సర్టిఫికేట్ జారీచేయుటలో సరళీకృతం చేయుట.
15. రాజకీయ అధికారము సాధించడానికి జాతీయ ఓ.బి.సి. ఫెడరేషన్‌తో కలిసి రాష్ట్రాలలోని బి.సి. సంఘాలు సంయుక్త ఆధ్వర్యంలో పనిచేయుట.
16. మహారాష్ట్ర రాష్ట్రంలో – బొంబాయి నగరంలో ఆగష్టు 7న జరిగే జాతీయ ఓ.బి.సి. మహా సంఘ్ సమావేశములో విరివిగా పాల్గొనుట.

ఇట్లు

**చైర్మన్**

జాతీయ ఓ.బి.సి. ఫెడరేషన్